

## పల్ల వెంకన్న నర్సరీలో 'రిపబ్లిక్ డే'

ప్రజాశక్తి-కడియం




భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సుదినం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని కడియం పల్ల వెంకన్న నర్సరీలో మొక్కలతో శుభాకాంక్షలు కూర్చారు. 75వ గణతంత్ర వేడుకలకు మువ్వన్నెల రంగులతో సీతాకోకచిలుక ఎగురుతున్నట్టు నర్సరీ డైరెక్టర్ పల్ల వెంకటేష్, వినయ్ సందేశాత్మకమైన కూర్పును తీర్చిదిద్దారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

### పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి అమరావతి నుంచి గురువారం 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇనాం, అసైన్డ్ భూములపై ఉచిత హక్కుల కల్పన, మూడో దశ సర్వే, నరేగా ద్వారా సరాసరి వేతనాలు, పని దినాలు కల్పన, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు, రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల అమలు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధత తదితర అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వప్రాధాన్య భవనాల నిర్మాణాలను పూర్తిచేసి ఆ యొక్క వసతులు పరిపాలనపరంగా అందుబాటులో తెచ్చేందుకు త్వరలో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చిన వివరాలను సరిచూడాలు సర్వే నెంబర్లతో డేటా రూపొందించాలని ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సంబంధించిన బదిలీలు, లాజిస్టిక్స్ రిక్రూట్మెంట్ వాహనాల రిక్రూట్మెంట్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలు కల్పనపై దృష్టి సారించాలన్నారు. పోలీస్, అటవీ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద నగదు, మద్యం గిఫ్ట్ ఆర్టికల్స్ బల్క్‌గా రవాణా కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



సిఎస్‌తో వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, జెసి, ఇతర ఉన్నతాధికారులు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారుల అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ చిరుధాన్యాల వంటకాలు పై ప్రచురించిన పుస్తకాన్ని ఆయని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, సిపిఒ వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.బోసు బాబు, ఎడిలు కె.నాగేశ్వరరావు, వెంకట రామారావు, డిఇఒ కమల కుమారి, డిపిఒ కృష్ణకుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్ మధుసూదన్ జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష ప్రదర్శిస్తే తగు చర్యలు

### రాష్ట్ర ఎస్‌సి కమిషన్ సభ్యులు ఆనంద్ ప్రకాష్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రభుత్వం, రాజ్యాంగం, చట్టం ఆయా వ్యవస్థల నిర్వహణలో దళిత వర్గాలకు ఎక్కడైనా వివక్షకు గురైన వారు కమిషన్ దృష్టికి తీసుకువస్తే వాటిపై తగు చర్య తీసుకోవడమే ఎస్‌సి కమిషన్ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎస్‌సి కమిషన్ సభ్యులు వల్లం ఆనంద్ ప్రకాష్ తెలిపారు. గురువారం అమలాపురం మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి సంబంధించిన ఎస్‌సి సర్పంచులు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ కుల వివక్ష లాంటి సంఘటనలు కమిషన్ దృష్టికి వస్తే అలాంటి చోట్ల జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు సజావుగా అందుతుంది లేనిదీ కమిషన్ పరిశీలిస్తుందన్నారు. పథకాల అమల్లో ఏమైనా వివక్ష గురి అవుతున్నారా అనే అంశాలను కమిషన్ దృష్టి సారిస్తుందన్నారు. ఇందులో భాగంగా బండారులంక గ్రామ సచివాలయన్ని సందర్శించి అక్కడ సిబ్బందిని సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నానని అన్నారు. వాలంటీర్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు పనితీరును అడిగి తెలుసుకున్నానని, గ్రామ సచివాలయ ఉద్యోగులు సంతృప్తికరమైన సమాధానం ఇచ్చారని కమిషన్ సభ్యులు తెలిపారు. తిరుపతి, వైజాగ్ లాంటి కేంద్రాల్లో ఎస్‌సి, ఎస్‌టి యువత కోసం స్టడీస్ సర్కిల్ సెంటర్ల ద్వారా సాధారణ పోటీ పరీక్షలతోపాటు ఐఎఎస్ లాంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలకు వెళ్లడానికి శిక్షణిస్తారన్నారు. ప్రతి జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండల కేంద్రాల్లో పౌర హక్కుల దినోత్సవం సమావేశాలు నిర్వహిస్తున్నాదన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం రూ.62 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో దళిత వర్గాలకు సబ్ ప్లాన్ సజావుగా అమలు జరుగుతుందని కమిషన్ సభ్యులు పేర్కొన్నారు. పౌర హక్కులు సమీక్షలు నిరంతరం జరిగే విధంగా కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జ్యోతిలక్ష్మిదేవి, అమలాపురం ఎంపిడిఒ జె.వెంకటేశ్వరరావు, రెవెన్యూ, పోలీస్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ సభ్యులు ఆనంద్ ప్రకాష్

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి : మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన 4 వ విడత ఆసరా లబ్ధిదారులకు చెక్కులు అందించే కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు 2019 ఎన్నికల నాటికి రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలకు ఉన్న రూ.27 వేల కోట్ల అప్పును వైఎస్ఆర్ ఆసరా పథకం పేరిట నాలుగు విడతల్లో తిరిగి మహిళలకు అందిస్తున్న సిఎం జగన్ విశ్వసనీయతకు మారుపేరని అన్నారు. సిఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్న జగన్ ను ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి విశ్వరూప్ కోరారు. అనంతరం మండలంలోని ఆసరా పథకానికి అర్హులైన 1243 డ్వాక్రా గ్రూపులకు రూ.9,20,34,936 కోట్ల చెక్కును మంత్రి విశ్వరూప్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దంగేటి వీర వెంకట అచ్యుత జానకి, రాంబాబు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి,కార్యదర్శి పినిపే జయరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆసరా చెక్కు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

### ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అయినవిల్లి

జాతీయ స్థాయి ప్రతిభా ఉపకార వేతన పరీక్ష లో ముక్తేశ్వరము ఉన్నత పాఠశాల్లో ఎనిమిదవ తరగతి చదువు చున్న నలుగురు విద్యార్థులు అర్హత సాధించారు. గురువారం హెచ్ఎం నిమ్మకాయల గనేశ్వర రావు తెలియ జేశారు. వీరికి కేంద్రం నాలుగేళ్ల పాటు రూ.12వేలు ఉపకార వేతనం అందజేస్తుం దన్నారు. విద్యార్థులను ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబు, జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి నాగ విజయ లక్ష్మి, సిరిపల్లి సర్పంచ్ కుడిపూడి శాంతావతి తదితరులు అభినందించారు.

## ఆర్‌డిఒ సుధాసాగర్‌కు 'ప్రజాహిత' అవార్డు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రామచంద్రపురం ఆర్‌డిఒ ఎస్.సుధాసాగర్‌కు మోడరన్ ఫౌండేషన్ తరపున మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు ప్రజాహిత పురస్కారాన్ని గురువారం ప్రదానం చేశారు. సామాజిక, రాజకీయ, క్రీడా, కళ, సేవా, విద్యారంగాల్లో విశిష్ట సేవలు అందించే వారికి రెండున్నర దశాబ్దాలుగా మోడరన్ ఫౌండేషన్ ఈ అవార్డు అందజేస్తోంది. ఈ సందర్భంగా జివి.రావు మాట్లాడుతూ ఆర్‌డిఒ బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే ప్రజా సమస్యలపై చురుగ్గా స్పందించి పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. అదేవిధంగా వయోవృద్ధులు, వికలాంగులు అయిన ఓటర్ల సౌకర్యార్థం తమ మోడరన్ ఫౌండేషన్ తరపున 20 వీల్ చైర్స్ అందజేస్తామన్నారు. సుధాసాగర్ మాట్లాడుతూ మోడరన్ ఫౌండేషన్ ద్వారా రావు చేసున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.వెంకటేశ్వర రావు, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్‌కు అవార్డు అందజేస్తున్న లయన్ జివి.రావు



విజేతలతో కొత్తపేట జెడ్‌పిటిసి రమాదేవి

### క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలు అవసరమని వాటి ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందనికొత్తపేట జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి అన్నారు. పి.గన్నవరం మండలం నరేంద్రపురం గురుకుల పాఠశాలలో మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు గురువారం అందజేశారు. ముఖ్యఅతిథిగా కొత్తపేట జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి పాల్గొని గురుకుల పాఠశాల నుండి ఆటల పోటీల్లో రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన పది మంది విద్యార్థులకు సమితి సమకూర్చిన విద్యా పరికరాలను అట్టలు, పెన్నులు, పెన్సిళ్లుఅందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కోరుకొండ జాన్ మాట్లాడుతూ నరేంద్రపురం గురుకుల పాఠశాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని మెయిన్ రోడ్ నుంచి పాఠశాల వరకు రోడ్డు నిర్మాణ చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో గోసంగి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎస్.శాస్త్రి, రవిశంకర్, పిఈటి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'




# ఓటర్ల దినోత్సవంపై అవగాహన



మండపేటలో ర్యాలీ

**ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవగాహన ర్యాలీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. కొత్తగా నమోదైన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో అధికారులు తదితరులు పాల్గొని ఓటు ప్రాముఖ్యతను వివరించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**అమలాపురం** స్థానిక భట్లపాలెం బివిసి కళాశాల నందు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లామాట్లా డుతూ ఏడాది ఓటర్ దినోత్సవం యొక్క ఉద్దేశం నేను కచ్చితంగా ఓటు వేస్తాననే అంశంపై నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ మాట్లాడుతూ నూతనంగా నమోదైన ఓటర్లులో ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ పట్ల నిబద్ధత పెంచడానికి ఈ ఉత్సవం దోహద పడుతుందన్నారు. తొలుతగా ఓటరు దినోత్సవ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. చివరగా సీనియర్ సిటిజన్స్ ఓటర్ల లను సత్కరించి కొత్తగా నమోదైన ఓటర్లకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. రంగోలి, వ్యాసరచన వక్తృత్వపు పోటీల్లో విజేతలకు బహుమ తులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ జి.కేశవర్ధన్ రెడ్డి, ఎడ్మిన్ ఎస్పీ ఎస్ ఖాదర్ బాషా, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్, ప్రిన్సిపల్ జెవిజె రామా రావు, సంసాని నాని కళాశాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని తహశీల్దార్ టిఆర్. రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలువ పువ్వు సెంటర్లో మనోహరం చేపట్టి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఐ కోన అప్పారావు, మున్సిపల్ మేనేజర్ తాతపూడి కనకరాజు, ఎలక్షన్ డిటి మెహర్ బాబా, ఎఫ్‌డిఒ రమణ రావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంగమేశ్వరకాలనీలో ఎంపిపి పాఠశాల్లో స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యంబ మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటరు పెద్దపాటి అన్నవరాన్ని సన్మానించినారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట శ్రీధర్, శేషారత్నం పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** స్థానిక దేవి సెంటర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు నిర్వహించిన ముగ్గుల పోటీలుజరిగాయి. తొలుత విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్లను సత్కరించారు .అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి పి.శ్రీరామ్ ప్రసాద్, విఆర్ఒ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం ఆయన విద్యార్థులకు ఓటు హక్కుపై దీప్తి విద్యా సంస్థల చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వాసంశెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు, పొన్నమండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మామిడికుదురు హై స్కూల్ లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు విద్యార్థినులు చే ముగ్గులు పోటీలు నిర్వహించారు సీనియర్ ఓటర్లను సన్మానించారు ఈ కార్యక్రమం లో తహశీల్దార్ రియాజ్ హుస్సేన్, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎంపిటి సి సభ్యురాలు నైనాలసీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ మరియు చైతన్య వాలంటరీ ఆర్గనైజేషన్ ల సంయుక్త ఆధ్వర్యం ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు అభివృద్ధి అధికారిని జివి.సత్యవాణి మాట్లాడారు. కార్యక్రమానికి ముందుగా అవగాహన ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. అనంతరం వివిధ విద్యార్థులకు పలుఅంశాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ, సీనియర్ ఓటర్లకు సన్మానం జరిగింది. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు, స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపుడి శివ శంకర రావు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వరరావు చైతన్య వాలంటరీ ఆర్గనైజేషన్ కార్యదర్శి రాంజీ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని దానిని ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకోవాలని తహశీల్దార్ వై.రాంబాబు పేర్కొన్నారు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ ల దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి గేట్ సెంటర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల దినోత్సవం పైన నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్, యువ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో డిటి ఝాన్సీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యవేణి, అధ్యాపకుడు కె.రవి తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని తహశీల్దార్ ఐపి.శెట్టి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆలమూరు, గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన ఆలమూరులో మహిళలకు, చిన్నారులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంజీవరెడ్డి, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, చిన్నారులు పాల్గొన్నారు.


ముమ్మిడివరంలో విద్యార్థుల ప్రతిజ్ఞ



అమలాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు


కాట్రేనికోన గేట్‌సెంటర్‌లో మానవహారం

### ఒలింపియాడ్‌లో 'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో సి-బ్యాచ్ చదువుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన క్యాట్ ఒలిమిపియడ్ 2వ దశ పోటీ పరీక్షలో ప్రతిభ కనబరచి క్యాష్ అవార్డ్స్, బంగారు పతకాలు, ప్రశంస పత్రాలను కైవసం చేసుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. గురువారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 92 మంది విద్యార్థులు రెండవ దశ పరీక్షలో ఈ ఘనతను సాధించారని, అందులో 6 గురు రూ.1000చొప్పున నగదు బహుమతిని కైవసం చేసుకున్నారని అన్నారు. 45 మంది బంగారుపతకాలు, 41 మందికి ప్రశంసా పత్రాలు అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో డీన్ అరుణ్, సి- బ్యాచ్ ఇంఛార్జి సతీష్,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


సిద్ధం పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

### 30న ఏలూరులో జగన్ సభ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఏలూరులో ఈ నెల 30న జరిగే సిఎం జగన్ సభకు కొత్తపేట నియోజకవర్గం నుంచి 100 బస్సులు, ఏర్పాటు చేశామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో వాడపల్లి వెంకటేశ్వరస్వామి ని దర్శించుకొని అనంతరం నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన తొలుతుగా సిద్ధం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల వైసిసి అధ్యక్షులు కనుమూరి శ్రీనివాసరాజు అధ్యకతన జరిగిన సమావేశంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, జెడ్‌పిటిసి సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, బోనం బాబా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఏలూరులో ఈ నెల 30న సిఎం జగన్ ఏర్పాటు చేసిన నాడు సిద్ధం-నేడు సిద్ధం అనే కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని రామచంద్రపురం వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.


రామచంద్రపురంలో మాట్లాడుతున్న సూర్యప్రకాష్

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### 'నిజం గెలవాలి'లో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి-అమలాపురం/ఉప్పలగుప్తం/కపిలేశ్వరపురం/రాజోలు

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలే గుండెపోటుతో మరణించిన పలు కుటుంబాలను గురువారం ఆయన సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. బాధిత కుటుంబాలను అండగా ఉంటామాని ఆమె అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో జిల్లాలో పర్యటించారు. పి. గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలం, ఎస్. మూలపాలెం గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు. పి.గన్నవరం మండలం అయినవిల్లి మండలం ఎస్.మూలపొలం గ్రామంలో కార్యకర్త మోరెంపూడి మీరాసాహెబ్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. మీరాసాహెబ్ భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మీరాసాహెబ్ కుటుంబానికి రూ.3లక్షల చెక్కును భువనేశ్వరి అందజేశారు. అల్లవరం మండలం, రెల్లుగడ్డ గ్రామంలో కార్యకర్త నడిపల్లి పల్లంరాజు కుటుంబాన్ని పరామర్శించారు. పల్లంరాజు భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చి బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి కి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సలాది విశ్వనాథం కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. విశ్వనాథం భార్య ఆదిలక్ష్మి మనుమడు పవన్ లకు రూ.3 లక్షలు చెక్కును భువనేశ్వరి అందజేశారు. రాజోలు మండలం, సోంపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త సరెళ్ల పెద్దిరాజు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. బాధిత సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందజేశారు. రాజోలు నియోజకవర్గం, మల్కిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో చెల్లుబోయిన నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించి బాధితత కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆమె అందించారు. కపిలేశ్వరపురం మండలం నల్లూరు గ్రామంలోని జొన్నకూటి రాజు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. మృతిని కుటుంబానికి భువనేశ్వరి రూ.3లక్షలు చెక్కు అందజేశారు. భువనేశ్వరి వెంట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, గంటిహరీష్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేట** నిజం గెలవాలి పర్యటనలో భాగంగా అమలాపురం విచ్చేసిన నారా భువనేశ్వరిని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు


ఎస్.మూలపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద భువనేశ్వరి నివాళి

### అభివృద్ధికి స్వయం సహాయక సంఘాలు దోహదం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధించడానికి స్వయం సహాయక సంఘాలు దోహదపడతాయని నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ బోసు రాజు అన్నారు. నగర పంచాయతీ రాయుడు పాలెం సచివాలయం పరిధిలోని ముషినివారిపాలెంలో గురువారం మెప్మా సౌజన్యంతో సుమారు రూ.2.60లక్షల వ్యయంతో సమకుర్చిన పేపర్ ప్లేట్ యూనిట్‌ను భోసురాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను అందించి, వారిలో సుస్థిర జోవనోపాధులను మెరుగు పరచడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ ఐ రాంజీ యూనిట్, ప్రెసిడెంట్ వాసంశెట్టి రామ సూర్యావతి, కౌన్సిలర్ సరిపెళ్ళ రామ కష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### అర్ధరాత్రి చోరీ

ప్రజాశక్తి - శంఖవరం

శంఖవరంలో బుధవారం అర్ధరాత్రి ఒక ఇంట్లో చోరీ జరిగిందని అన్నవరం ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు. పాత స్టేట్ బ్యాంక్ సమీపంలో పర్వత వరలక్ష్మి తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటుంది. అయితే అర్ధరాత్రి లేచి బాత్ రూమ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ముసుగు ధరించిన వ్యక్తి గోడ దూకి తనను భయపెట్టి మెడలో ఉన్న పుస్తెల తాడు, నల్లపూసల తాడును బలవంతంగా లాక్కుని పారిపోయినట్టు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని గుర్రప్పాలెం గ్రామంలో ఎస్ఐ నాగార్జున రాజు మద్యం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గండికోట సత్యనారాయణకు చెందిన పాన్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 43 మద్యం బాటిల్స్, అదేవిధంగా గండికోట వీర రాఘవులు షాపులో తనిఖీ చేయగా 30 మద్యం బాటిల్స్ లభించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

### హత్య కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని ఈ నెల 22వ తేదీన చంద్రవరం గ్రామంలో జరిగిన మహిళ హత్యకు కారకుడైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు గురియైన సింహాద్రి సుజాత (48) 15 ఏళ్ల క్రితం భర్త మృతి చెందడంతో తల్లిదండ్రుల స్వగ్రామమైన చంద్రవరంలో గత ఐదేళ్ల నుంచి నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అదే గ్రామానికి చెందిన యాదాల చైతన్య కుమార్ పెయింటింగ్ పనుల నిమిత్తం సుజాత ఇంటికి వచ్చాడు. నాటి నుంచి ఆమెతో పరిచయం పెంచుకుని ఎప్పటికప్పుడు ఫోన్ చేసి ఇబ్బంది పెట్టేవాడు. దీంతో ఆమె తల్లిదండ్రులకు చెప్పడంతో చైతన్య కుమార్‌ను మందలించారు. దీంతో ఆమెపై పగపెంచుకున్న అతడు ఈ నెల 22వ తేదీన సుజాత ఉంటున్న ఇంటిపైకి వెళ్లి దాక్కున్నాడు. ఉదయమే బట్టలు ఆరవేసేందుకు పైకి వచ్చిన సుజాతపై ఒక్కసారిగా దాడి చేసి పీకపై కత్తితో కోసి పరారయ్యాడు. హతురాలు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసినట్లు సిఐ ఎవి.రమణ తెలిపారు.

### మద్యం కేసుల్లో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - దేవరపల్లి

ఎస్ఇబి స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ కెవి.స్వామి తెలిపారు. మండలంలోని ధూమంతునిగూడెం గ్రామానికి చెందిన జక్కంశెట్టి విజయలక్ష్మి అనే మహిళ వద్ద ఉన్న 10 లీటర్ల నాటు సారాను, మండల కేంద్రమైన గోపాలపురంలో ముళ్ళ శ్రీనివాసరావు అమ్మకానికి నిల్వ చేసిన 8 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 576 మందికి ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని జి. వేమవరం పంచాయతీ పరిధిలోని జగనన్న లేఔట్‌లో 576 మంది లబ్ధిదారులకు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ ఇళ్ల స్థలాలను అప్పగించారు. ఎంపిటిసి సభ్యులు యర్రంనీడి అప్పా రావు అధ్యక్షతన గురు వారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ లబ్ధిదారుని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుందన్నారు. దీంతో పాటు ఇంటి నిర్మాణానికి ఇసుక, సిమెంటు, ఇనుమును తక్కువ ధరకే అందించడం ద్వారా మరో రూ.1 లక్ష వరకూ మేలు జరుగుతుందని తెలిపారు. ఈనెల 27 నుంచి ప్రతి ఇంటి స్థలం లబ్ధిదారునికి సంబంధిత ఇండ్ల స్థలాల లబ్ధిదారుడుకి ఆయా సచివాలయాల ద్వారా పట్టా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మండల పరిధిలోని పటవల పంచాయతీలో రూ. 2 కోట్లతో నిర్మించిన వివిధ భవనాలను ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రారంభించారు. పటవల పంచాయితీ కార్యాలయంపైన రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన పై అంతస్తు సచివాలయం వన్ భవనాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని, కొత్తూరు, రామన్నపాలెం, పటవల, శాంతమూల నిర్మించిన వాటర్ ట్యాంకులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎను ఆయా గ్రామస్తులు సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, పార్టీ అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక సర్పంచ్ పి. కామేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు తణుకు వరలక్ష్మి, బూరెల వెంకటరాజు, దెయ్యాల సత్తిబాబు, మట్ట లింగమూర్తి, నీలపాల శ్రీనివాస్, పినపోతు స్వామి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభం

ప్రజాశక్తి - కరప

తదేకం ఫౌండేషన్ సహకారంతో కొత్తపేట ప్రాంతంలో జనసేన నాయకులు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ స్వగృహంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పంతం నానాజీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు శిక్షణ వినియోగించుకుని స్వయం ఉపాధి పొందాలని నైపుణ్యం సంపాదించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ ప్రతినిధి చావ్వకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రతిభ' విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రేవతి సైన్స్ ఫౌండేషన్- రామచంద్రపురం ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రాజెక్టులకు బహుమతులు గెలుచుకున్నారు. ఈ విషయాన్ని గురువారం పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి ప్రకాష్ మీడియాకు వెల్లడించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ స్టాలిన్, రేవతి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారని తెలిపారు. విద్యార్థులను పలువురు ఈ సందర్భంగా అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం

సంక్షేమం, అభివృద్ధే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గురువారం అమలాపురం నియోజకవర్గంలో పలు అభివద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలోని గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా మెరుగుపరిచే విధంగా జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టి మంచినీటి సరఫరా జరిగే విధంగా పనులు చేపట్టామన్నారు. చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు బిటి రోడ్లు నిర్మాణాలు చేపట్టే విధంగా ముందుకు వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. తాండవపల్లి గ్రామంలో రూ.51 లక్షలతో చేపట్టిన జల జీవన మిషన్ పనులతో పాటు రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జి .యేసు రాజు, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి హరి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. అల్లవరం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన చేశారు. అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ మాట్లాడుతూ జిల్లాలో రూ.48 కోట్లతో రోడ్ల నిర్మాణపు పనులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, సర్పంచ్ ఆర్. విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు కె.గౌతమి తదితరులు పాల్గొన్నారు.

### నంగవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**ఉప్పలగుప్తం** నంగవరంలో గురువారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో రూ.23. 94 లక్షలు వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రూ.20.8 లక్షలుతో నిర్మించిన వెల్ నెస్ సెంటర్ లను మంత్రి విశ్వరూప్, ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సన్నవిల్లి, భీమనపల్లి సర్పంచ్ లు పెయ్యల రాజ్ కుమార్, చిక్కం పెదబాబు, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజకుమారి తదితరులు పాల్గొన్నారు.



తాండవపల్లిలో శిలాఫకలం ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

# సమస్యల పరిష్కారానికి డిమాండ్

## రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

**రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని గురువారం పలుచోట్ల ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రజాప్రతినిధులు, యుటిఎఫ్ నేతలు సంఘీభావం తెలిపారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**మండపేట** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే ఒక నెల పెన్షన్ ని మట్టిఖర్చుల క్రింద ఇచ్చేవారన్నారు. దానిని ఈ వైసిపి ప్రభుత్వం రూ.25 వేలు చేసిందన్నారు. 2022 జనవరి నుంచి బకాయి పడ్డ పిఆర్‌సి, డిఎ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ పరిధి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలన్నారు. అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన అన్ని హాస్పిటల్స్ లో వైద్యం చేసే విధంగా హెల్త్‌కార్డ్స్ ఉండాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. **ఆలమూరు** తాలూకా స్థాయి పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా తమ హక్కుల సాధన కొరకై ధర్నా చేశారు. వీరికి యుటిఎఫ్ మండల శాఖ సంఘీభావం తెలిపింది. వారు మాట్లాడుతూ పెన్షనర్స్‌కి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు, పివివిజిఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఏడిస్తే సత్తిరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 11వ పిఆర్సి లోని ఏరియార్స్ ను వెంటనే అందించాలని హెల్త్ కార్డుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు వైద్య సదుపాయాలు అందించాలని 11వ పిఆర్‌సిలో తగ్గిన క్వాంటంను యథాతథంగా అందించాలని పెండింగ్ డిఆర్ ల ను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ జిడి.కిషోర్ బాబుకు అందించారు కార్యక్రమాలు ర్యాలీ సూర్యకుమారి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగుల ధర్నాలో పాల్గొన్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల



ఆలమూరులో పెన్షనర్లకు యుటిఎఫ్ నేతల సంఘీభావం



కొత్తపేటలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు

## జిల్లా స్థాయికి క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి- ఆలమూరు

నియోజవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా మండలంలోని చెముడులంకకు చెందిన కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడా జట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యాయని ఎంపిడిఒ కె.జాన్ లింకన్, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను అభినందించి, మరింత ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ రామ స్వరూప్, పీడీ సత్తిబాబు, ఉప సర్పంచ్ దొండపాటి చంటి, మోటూరు సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి -ఆలమూరు

కొత్తూరు సెంటర్ నుంచి గుమ్మిలేరు చివరకు ఆర్అండ్‌బి రోడ్డుకు రూ.2.50 లక్షలతో సాధారణ మరమ్మతులు గురువారం చేపట్టారు. ఇన్‌ఛార్జి ఎఇ పి.ఫణిలింగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట ఆర్అండ్‌బి పరిధిలో వివిధ రోడ్ల మరమ్మతుల కొరకు రూ.15లక్షలు సాధారణ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఆలమూరు మండల పరిధిలో 7 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన 3 కిలోమీటర్లు కొత్తూరు సెంటర్ నుంచి జొన్నాడ వరకు ప్రత్యేక ప్యాకేజీలో మరమ్మతులు జరుగుతాయని ఆయన అన్నారు.

# పలుచోట్ల విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

**పలుచోట్ల 8వ తరగతి విద్యార్థులకు గురువారం ప్రజాప్రతినిధులు ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**మామిడికుదురు** ప్రభుత్వ పాఠశాల్లో అధిక ప్రాధాన్యత కల్పించి కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పి.గన్నవరం మండలం మానేపల్లి బాలురు, బాలికల హైస్కూల్లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్ లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ నరసింహారావు , ఎంఇఒ 1,2 కె.హెలీనా, సిహెచ్ వీరభద్రానందం, బాలుర పాఠశాల హెచ్‌ఎం జి. శ్రీనివాసరావు, బాలికల పాఠశాల హెచ్‌ఎం కె.వి. సూర్యనారాయణమూర్తి, ఎస్ఎంసి ఛైర్మన్ ఎల్లమిల్లి స్వాతికుమారి ,రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** విద్యాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. టేకి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం గ్రామ సర్పంచ్ కుక్కల నాగమణి అధ్యక్షతన జరిగిన విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట పాల్గొన్నారు.. ఎంఇఒ కె.తాతారావు మాట్లాడుతూ 8 ఉన్నత, 6 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 456 మంది విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని ఏడిద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్లు, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిఇప పసుమర్తి నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పట్నాల నాగబాబు, వైసిపి నాయకులు వల్లూరు రామకృష్ణ, పలివెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మానేపల్లిల్లో ట్యాబ్లు అందుకున్నవిద్యార్థులతో జెడ్‌పి చైర్మన్ విప్పర్తి



ఏడిదలో ట్యాబ్లు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సర్పంచ్



టేకిలో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఎల్‌సి తోట



పంపిణి చేసున్న ధర్మకర్తల మండలిచైర్మన్ తదితరులు

## పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లిలో బాల బాలాజీ స్వామి ఆలయ వ్యవస్థాపకులు మొల్లేటి రామస్వామి, ఆదిలక్ష్మి దంపతుల వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భముగా పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. వారి కుటుంబ సభ్యులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు , ఎంపీటీసీ బొంతు నీలిమ, సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి తదితరులు పాల్గొన్నారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు నిర్వహణ అధికారిణి గ్రంధి మాధవి తెలిపారు.



ర్యాంకును అందుకుంటున్న అధ్యాపకులు కెఎస్ఆర్

## డాక్టర్ కరుటూరికి లెఫ్టినెంట్ కమాండర్ ర్యాంక్

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కెఎస్ఆర్ ఎన్‌సిసిలో 28 సంవత్సరాలు విశేష సేవలు అందించినందుకు సెంట్రల్ గెజిట్ ఆఫ్ ఇండియా మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'లెఫ్ట్ నెంట్ కమాండర్ ర్యాంక్'జారీచేశారని కళాశాల ప్రిన్సిప డాక్టర్ టికెవి.శీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక కళాశాల్లో ఆరవ ఆంధ్ర నావెల్ యూనిట్ కాకినాడ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కమాండర్ అక్షయ్ అరుణ్ చేతుల మీదుగా దీనిని కెస్ఆర్ స్వీకరించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ డాక్టర్ కెఎస్ఆర్‌ను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మండపేట పుర ప్రముఖులు అభినందించారు.

## నేడు ఉప్పాడలో బిసిల మహాసభ

ప్రజాశక్తి - యు కొత్తపల్లి

ఉప్పాడలో శుక్రవారం జయహో బిసిల మహాసభ నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకుడు చోడిపల్లి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్ఎన్.వర్మ అధ్యక్షతన జరిగే ఈ మహాసభ శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ మహాసభలో బిసిల హక్కులు, కులాల ప్రత్యేక గుర్తింపు, మత్స్యకారుల శ్రేయస్సు తదితర అంశాలపై చర్చిస్తారన్నారు.

## CHANGE OF NAME

I, KAPAGANTY VASANTHA LAKSHMI, W/o. K.R.PRASAD, D.No. 2-351, S.K.S. Township, Ganganapalli, Kovvada, Kakinada, Andhra Pradesh 533 006 have changing by name from **KAPAGANTY VASANTHA LAKSHMI** to **VASANTHA KAPAGANTY** for all purposes.

## ట్రాక్టరు సి బుక్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, పోతవరం గ్రామానికి చెందిన గన్నమనేని సత్యసాయి శేషారత్నం, W/o. నాగేశ్వరరావు (late) అను నాకు నా భర్త గారైన గన్నమనేని నాగేశ్వరరావు గారి పేరున **AP 37 DE 3923** నెంబరు గల ట్రాక్టరు కలదు. నా భర్త ఇటీవల కాలంలో మరణించినారు. నా భర్తకు సంబంధించి ట్రాక్టరు సి-బుక్ ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

**గన్నమనేని సత్య సాయి శేషారత్నం**
W/o. నాగేశ్వరరావు (late)
డో.నెం. 8-31/బి, మెయిన్‌రోడ్డు,
పోతవరం, నల్లజర్ల మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 62813 86583

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S.NO.5120 OF 2021**

**Between:**
**Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)** ..Plaintiff

**And**

**Sri Behara Siva Sankar, S/o. Sri Mohana Rao, aged about 36 years, Occ: Government Employee, Government I.T.I, Opp: JNTUK, Kakinada, R/o.Flat no.D-2, Balaji Residency, near Sai Baba Temple, Easwarnagar, Beside 3APSP, Kakinada-533 005.** ..Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,43,477-22 Ps (Rupees One lakh forty three thousand four hundred and seventy seven and paise twenty two only)with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 20-02-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
H.No. 16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff

## యానాం వార్తలు

### ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి మునిస్వామి పాల్గొని విద్యార్థులు, బిఎల్ఒలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య విశిష్టతను పెంచాలని ఉద్దేశంతో ప్రతి ఏట కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలన్నారు. కొత్త ఓటర్లను పరిపాలన అధికారి సత్కరించారు. అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ఎస్‌టిపి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేష్, బేతాళం కుమార్, బచ్చుల సాగర్, సాధనాల బాబు, నోడల్ అధికారులు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - యానాం

గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో శుక్రవారం పరిపాలనాధికారి మునిస్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తారు. కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## నాటిక పరిషత్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

చంద్రమాంపల్లి(దివిలి)స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పరిషత్ పోటీలు కైకాల సత్యనారాయణ కళా ప్రాంగణం, ఇందన నరసారావు కళావేదికపై గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పెద్దాపురం చేనేత సొసైటీ అధ్యక్షులు ముప్పన వీర్రాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. చంద్రమాంపల్లి సర్పంచ్ కురుమళ్ళ లోవరాజు, గోపు నారాయణ మూర్తి ప్రారంభించారు. అనంతరం లోవరాజు, నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. ముప్పన వీర్రాజు మాట్లాడుతూ నాటక రంగం వన్నె తగ్గిపోయిందని అనుకుంటున్న తరుణంలో విశేష ప్రేక్షకాదరణతో ఈ పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. అనంతరం శార్వాణి గ్రామీణ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీకాకుళం జిల్లా బోరివంకకు చెందిన పిఎంఎస్ పట్నాయక్ దర్శకత్వంలో కెకె ఎల్ స్వామి రచించిన 'కొత్త పరిమళం' నాటిక, తెలుగు కళా సమితి విశాఖపట్నంకు చెందిన చలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వంలో పిటి.మాధవ్ రచన 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత?' నాటికలు ప్రదర్శించారు. ఈనాటికలు అందర్నీ ఆకట్టుకున్నాయి..అనంతరం డిఎస్‌పి లతా కుమారి చేతులమీదుగా కళాకారులకు, సంస్థలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్.మూర్తి, గొందేశి రాజా, ఇందన బ్రహ్మానందం, రవీంద్ర, కేదారి నాగు, మంతెన సత్తిబాబు, పాలాని సత్తిబాబు, పాపేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## In the Court of the Senior Civil Judge, Peddapuram
### I.P. No. 18/2023

*Between:*
Pakkurthi Veerababu, S/o Polorao, Age: 42 Yrs, Chit fund business Door No.4-2a, Rowthupalem Village, Prathipadu Mandal, Kakinada District. ...*Petitioner*

AND

Marneedi Surya Chakraveni and 28 Others ...*Respondents*

*Respondents:*

1. Marneedi Surya Chakraveni, W/o Nageswararao, Age 29 years, House Wife, D.No. 2-175, Meraka veedhi, R/o Housewife, R/o Door No. Ulimeswaram Village, Peddapuram Mandal, Kakinada District.
2. Nedulla Suribabu, S/o Satyanarayana, Age 45 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
3. Manyala Veera Satyanarayana, S/o Peddachakram, Age 38 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
4. Gompa Bujjiyya, S/o Krishnamma, Age 50 years, R/o Rowthupalem Village, Prathipadu mandal, Kakinada District.
5. Gompa Ramana, S/o Krishnamma, Age 55 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
6. Allu Lovaraju, S/o Appanna, Age 45 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
7. Allu Appalaraju, S/o Appanna, Age 40 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
8. Nagalla Veerababu, S/o Peda Satyanarayana, Age 40 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
9. Musarapu Subbarao, S/o Babayya, Age 65 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
10. Koppula Rambabu, S/o Suryarao, Age 60 years, R/o Rowthupalem Village, Prathipadu mandal, Kakinada District.
11. Kundala Sattibabu, S/o Yerakayya, Age 45 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
12. Gangiredla Arjunudu, Age 58 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
13. Sanaboyina Ananatalakshmi, Wlo Kusuraju, Age 47 years, R/o. Rowthupalem village, Prathipadu mandal, Kakinada District
14. Sanaboyina Lovaraju, S/o Satyanarayana, Age 40 years, Rip Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
15. Sanaboyina Rambabu, S/o Satyanarayana, Age 36 years, R/o. Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
16. Sanaboyina Gangabhavani, W/c Satyanarayana, Age 55 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
17. Inti Srinu, S/o Suryarao, Age 38 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
18. Kolluboyina Police, S/o Modayya, Age 50 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
19. Veeramalla Nageswararao, S/o Nookaraju, Age 40 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
20. Siribolu Musalayya, S/o Chakram, Age 60 years, Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
21. Muralasetti Lakshmanudu, S/o Ramulu, Age 55 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
22. Pakkurthi Nagaraju. S/o Apparao, Age 55 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
23. Pakkurthi Venkata Ramana, S/o Nagaraju, Age 58 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
24. Pakkurthi Rambabu, S/o Suryarao, Age 60 years, R/o Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
25. Nimmala Subbarao, S/o Manikyam, Age 60 years, Rowthupalem village, Prathipadu mandal, Kakinada District.
26. Amarapilli Rajubabu, S/o Challarao, Age 45 years, R/o Lampakalova village, Prathipadu mandal, Kakinada District.
27. Setti Babji, S/o Surya Narayana, Age 55 years, R/o Lampakalova village, Prathipadu mandal, Kakinada District.
28. Saripalli Dhanababu, S/o Tasu, Age 55 years, R/o Chebrolu village, Gollaprolu mandal, Kakinada District.
29. Kundala Atchchiyyamma, W/o. Veera Babu, age 50 years, R/o. Achimpeta Village, Samalkota Mandal, Kakinada Dist.,

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 30-1-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**డి.ఎస్.ఎన్.మూర్తి,** అడ్వకేట్
పెద్దాపురం, సెల్: 9848894192